



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 19 అక్టోబర్ 2025


## పెట్రోల్ బంకుల్లో కనీస

# సౌకర్యాలు కరువు!

### వినియోగదారుల ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం

### కొండాపూర్ మండల వ్యాప్తంగా 8 పెట్రోల్ బంకుల్లో ఫస్ట్ ఎయిడ్, మరుగుదొడ్లు, గాలి నింపే సదుపాయాలు లేవు




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. మండలంలో మొత్తం 8 పెట్రోల్ బంకులు ఉన్నప్పటికీ, ఏ ఒక్క బంకులో కూడా ప్రాథమిక సౌకర్యాలు లేవు.

నేషనల్ హైవేలో రెండు, తొగర్ పల్లి వద్ద ఒకటి, మల్కాపూర్ ముని దేవుని పల్లి మధ్యలో నాలుగు వరకు పెట్రోల్ బంకులు ఉన్నప్పటికీ ం ఫస్ట్ ఎయిడ్ బాక్స్, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, వాహనాలకు గాలి నింపే హెయిర్ ఫిల్లింగ్ స్టేషన్ వంటి అవసరమైన సదుపాయాలు పూర్తిగా లేవని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లారీ పార్కింగ్‌తో రహదారులే అడ్డం

చాలా బంకుల వద్ద లారీలు రోడ్లపైనే పార్క్ చేయడంతో వాహనదారులు పెట్రోల్ లేదా డీజిల్ పోసుకోవడానికి వెళ్లడానికే ఇబ్బందులు

మిగతా 2 లో..

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**దీపావళి సామాగ్రి అమ్మే షాపు యజమానులు అన్ని అనుమతులు , జాగ్రత్తలు తీసుకొని ,సరసమైన ధరలకే అమ్మాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.దీపావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దీపావళి సామాగ్రి అమ్మే షాప్ యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని, కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు. పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు.ఎర్రబట్టలు , సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు.పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు, ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటాకులనే వినియోగించాలనీ తెలిపారు.పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ, పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు. ఏదన్నా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101లేదా 8712699263 కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులు పంట అవశేషాలు తగలబెట్టవద్దు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండల వ్యాప్తంగా 30 శాతం వరి కోతలు పూర్తయిన నేపథ్యంలో రైతులు పంట కోతల అనంతరం వరి పంట అవశేషాలను తగలబెట్టడం కనిపిస్తోంది. ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు, వానపాములు చనిపోవడమే కాకుండా

మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన మెదక్ ఎమ్మెల్యే

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్,నందగోకుల్ తిప్పనగుల్ల,గ్రామాలలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంద్రమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని విడుతల వారీగా డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఇల్లు కట్టించిన పాపన్న పోలేదన్నారు. అనంతరం బచ్చు రాజు పల్లి, జెడ్ చెరువు తాండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్



# మెదక్ జిల్లాలో బీసీ బంద్ ప్రశాంతం



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లాలో బీసీ బంద్ ప్రశాంతం. బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా శనివారం నాడు బంద్ ప్రశాంతంగా కొనసాగింది . అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ నటించాయి . ఈ బంద్కు రాష్ట్రంలోని ప్రతి జిల్లాల లోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. బంద్కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన

మిగతా 2 లో..

# బంద్ ప్రశాంతం

**రేగోడు మేజర్ న్యూస్:**



బిసిలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు శనివారం రేగోడులో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం చేపట్టిన బంద్ లో మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ పార్టీ శ్రేణుల తో కలిసి ర్యాలీగా వెళ్లి పాఠశాలలు, షాపులను బంద్ చేయించారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రేగోడు మండలంలో బంద్ కు దూరం ఉండడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయని ధ్వజమెత్తారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే అంతవరకు వదిలేది లేదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సై పోచయ్య ఆయనా సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులుమొయిజోద్దీన్, మాజీ సర్పంచ్ లు బాదన పల్లి నర్సింలు గోపాలకృష్ణ, తుకారాం నాయక్, సుభాష్, బాలయ్య, గురునాథ్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ భూమ్ రెడ్డి, పండల్ రెడ్డి ,నర్సింగ్ రావు,రాజ్ కమల్,సాయిలు, వీరారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లాలో బీసీ బంద్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

చేపట్టాయి. మెదక్ జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్ లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దత తెలిపాయి .

మెదక్ జిల్లా బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అనంతరం బీసీ సంఘాలు మాట్లాడుతూ...జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుంది అని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామ నీ బీసీ సంఘాల నాయకులు అన్నారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా మెదక్ నియోజకవర్గం మెదక్ ఆర్టీసీ డిపో ముందు బీసీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఆర్టీసీ డిపో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.బీసీల ఐక్యత, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని బీసీ పోరాటాన్ని ఉధృతం చేసి మా న్యాయమైన హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు.



బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలు .కుల సంఘాలు. మెదక్ జిల్లా కేంద్రంలోని బీసీ బంద్ లో భాగంగా బీసీ నాయకులు అన్ని పార్టీల వారు బిసి సంఘాలకు పూర్తి మద్దతు ఇచ్చారు. నోటి కాడికి వచ్చిన ముద్దను పాడు చేసినట్లు బీసీ బిల్లు ను ఖరాబు చేయడం జరిగింది. కోర్టులో కొట్టివేయడం జరిగింది. ఇప్పుడు బీసీలంతా ఐక్యమత్యంతో తమ బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని లేకుంటే తీవ్ర ఆందోళన తప్పదని బీసీ సంఘాలు పూర్తి సహకారం తెలపడం జరిగింది.ఇందులో భాగంగా చిరు వ్యాపారులు. వ్యాపారులు తమ షాపులను మూసి బీసీలకు నీరసంగా తెలపడం జడ్చర్ల నియోజకవర్గం లో వివిధ నాయకులు బంద్ లో పాల్గొనడం బంద్ పాటించడం జరిగిందని

కిరాణా షాపుల వారు వివిధ వ్యాపారులు ముందుకొచ్చి బంద్ ప్రకటించారు.. మెదక్ జిల్లాలో బిజెపి. కాంగ్రెస్. మరియు టిఆర్ఎస్ సీపీఎం సిపిఐ అన్ని పార్టీలు బీసీ బందులో బంద్ కు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. ప్రతి పార్టీ నుంచి బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ రిజర్వేషన్లు 42 శాతం బీసీ బిల్లు స్థానిక ఎలక్షన్లలో రావాలంటు. బీసీ నాయకులు

రిజర్వేషన్లు బిసి ప్రతిపాదికంగా తమ బీసీ రిజర్వేషన్లను ప్రకటించకుంటే ధర్నాలు. ఉద్యమాలు జరుగుతాయని బీసీ నాయకులు అన్ని పార్టీల బీసీ నాయకులు తమ గళాన్ని వినిపించారు.

# ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన మెదక్ ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి..)




శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈబిక్షపతి, శరత్,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సుప్రభాతరావు,తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, రమేష్ రెడ్డి,సీనియర్ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కొమ్మాట బాబు, యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,లింగం గౌడ్, దేమేయాదగిరి, ఆకుల బాలయ్య,అందేస్వామి అజయ్,వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్,నాగరాజు, సూరా రాములు,గరుగుల శ్రీనివాస్,ఆర్ ఐ ఇమాద్, ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం అశోక్, కార్యదర్శులు నాగలక్ష్మి ,మమత,రాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో బాకీ కార్డుల పంపిణీ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను బాకీ కార్డుల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్, వెంకటస్వామి, స్వామి గౌడ్, మహేష్,దుబ్బరాజా గౌడ్, అంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కరువు!

(మొదటి పేజీ తరువాయి..)

ఎదుర్కొంటున్నారు. బంక్ ప్రవేశద్వారాల వద్దే వాహనాల గందరగోళం నెలకొంటోంది. ఫలితంగా రాకపోకలు స్తంభించిపోతున్నాయి.

డిఎస్ఓ కార్యాలయానికి ఫిర్యాదులు %–% స్పందన శూన్యం

ఈ సమస్యలపై జిల్లా డిఎస్ఓ అధికారికి వినియోగదారులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదు. కనీసం తనిఖీలు జరిపిన రికార్డులు కూడా లేవు. అధికారులు మౌనంగా ఉండటం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది.

**"ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి"**

పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పించాలంటూ వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, మరుగుదొడ్లు, గాలి నింపే యంత్రాలు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతులు పంట అవశేషాలు తగలబెట్టవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

నేలలోని సేంద్రియ కర్బన పదార్థం తీవ్రంగా దెబ్బతింటుంది. పంట అవశేషాల కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడమే కాక భూమి భౌతిక లక్షణాలు కూడా దెబ్బతినడంతో నీటిని నిలుపుకునే శక్తి తగ్గిపోతుంది.అందువలన రైతులు పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలి. ఇలా చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెరిగి సూక్ష్మ జీవులు, వానపాములు అభివృద్ధి చెందుతాయి. ఫలితంగా పంట దిగుబడి పెరగడమే కాదు నీటిని నిలుపుకునే శక్తి కూడా పెరిగి తక్కువసార్లు పంట నీరుపెట్టగలుగుతారు.ఒక ఎకరా వరి పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8% కర్బనం, 1% నత్రజని, 0.06% భాస్వరం భూమిలో కలుస్తాయి.వరి పంట అవశేషాలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది, ముఖ్యంగా శ్వాస సంబంధిత వ్యాధులు తలెత్తే ప్రమాదం ఎక్కువ. అందువలన రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవకుమార్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామంలో రైతులతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్ నారాయణ తో పాటు రైతులు పాల్గొన్నారు

# 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నది:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

కొల్చారం మండల వ్యాప్తంగా బీసీల సంఘాల బందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ కొల్చారం మండల కేంద్రంలో శనివారం రోజు ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాల కెనరా బ్యాంక్ ఏడుపాయల టీ జంక్షన్ దగ్గర గల వైన్ షాప్ మరియు ఇతర వ్యాపార సముదాయాలను బందు చేయించి బీసీ సంఘాలు తలపెట్టిన బందును విజయవంతం చేయడం జరిగింది. అలాగే పొతంశెట్టిపల్లి మరియు ఏడుపాయల టీ జంక్షన్ రంగంపేట. కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామ అతిపెద్ద వ్యాపార వ్యాపార కేంద్రంగా ఉన్నది కాబట్టి అక్కడ కూడా అన్ని వ్యాపార కేంద్రాలను బంజేయించడం జరిగింది. మాకు మద్దతు తెలపడం జరిగింది రంగంపేట విలేజ్ లో కూడా సంపూర్ణ బంధుకు రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగాసాని మహేశ్వర్ రెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రం. కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం. డాక్టర్ బాలరాజ్. అప్పాజీపల్లి గ్రామం మాజీ సర్పంచి సునిత వెంకట్ గౌడ్ పోతంశెట్టిపల్లి. మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు. రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిర్ నాగరాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లి రాజు. గడ్డమీద మహేష్ గడ్డమీద శీను. దేవరాజ్. రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ మాజీ సర్పంచ్ బండి రమేష్ రాజు వెంకట్ గౌడ్. వసురంతాండ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్. కొంగోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్ గంప లక్ష్మయ్య లక్ష్మయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి..?



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**
తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీ బంద్‌కు జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పట్టణంలో మోటార్ సైకిళ్ళ పై తిరుగుతూ బంద్ కు సహకరించాల్సిందిగా దుకాణ దారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసి వేసి బంద్ కు మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో భాగంగా పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, అమీత్ కుమార్, షికారి గోపాల్, బరూర్ దత్తాత్రి, శంకర్ సాగర్, రాజు శంకర్, బిసి జేఏసీ నాయకులు పెద్దగొల్ల నారాయణ, హుగ్గెల్లి రాములు, కొండా పురం నర్సింలు, విశ్వనాధ్ యాదవ్, బిసి మైనారిటీ నాయకులు ఇమ్రాన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్, బొల్గర్ సంగప్ప, వైద్యనాథ్, సుధీర్ బండారి, మాదీనం శివ ప్రసాద్, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ రాజేందర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. కార్యాలయంలో భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, భూమి సంబంధిత సమస్యలను ప్రజల ఇబ్బందులు లేకుండా వేగంగా పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం' విజయవంతంగా అమలు చేసినందుకు తహసిల్దార్ అశోక్‌ను అభినందించారు. గ్రీవెన్స్ సెల్ ద్వారా వచ్చే ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల విశ్వాసం పెరిగేలా పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని ఆర్డీఓ రాజేందర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఉపతహసిల్దార్ వినయ్, ఆర్.ఐ. రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం అగదు

**జహీరాబాద్, మేజర్ న్యూస్:**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీ సంఘాల పిలుపు మేరకు మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామస్థులు, బిసి సంఘం నాయకులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు బంద్ కు మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. రాయిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు పై నిరసన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాయిపల్లి (డి) గ్రామ యువజన సంఘం ప్రధాన నాయకులు నాయికిని అశోక్, గొల్ల మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలక్స్ జెండార్, బెగరి నగేష్, గొల్ల బీరప్ప లు మాట్లాడుతూ, "బీసీలకు న్యాయమైన వాటా 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు మా పోరాటం ఆగదని బంద్ విజయవంతం చేసిన వ్యాపారవేత్తలకు, ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలప్ప, మౌలానా, బండారి నర్సింలు, బొయిని రాచన్న, పెంటప్ప, ఎ. నర్సింలు, బండారి గోపాల్, మరుబాయి చిన్న, ఎం. నాగరాజు, కొండాపురం శ్రీనివాస్, బేగరి నాగప్ప, వజీర్, సంజీవ్, బండారి రాములు, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం, సక్సెస్..

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

బీసీలకు 42శాతం అమలుకోసం శనివారం నాడు ఆయా పార్టీలకు చెందిన బీసీ నేతలంతా నిర్వహించి న బంద్ ప్రశాంతంగా ముగియడంతో పాటు సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ అధ్యక్షతన మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో ముంబాయి జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
మంతూరి శశి కుమార్ , మండల సీనియర్ నాయకులు కుతుబుద్దీన్, బండారి పాండు, పెద్ద గోపులారం బాగన్న, సుల్తాన్, గొర్రె గట్టు విఠల్, రాజేందర్, ఆంజనేయులు, బుదేరా చిన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ డివిజన్ పరిధిలో స్థానిక బంజారా కాలనీలో శనివారం ఇంటికి వెళ్లి వారితో ఎన్నికల గురించి ప్రస్తావించి డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన డివిజన్ ఇంచార్జ్ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సంజీవ్ నాయక్ మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచులు చన్ బసప్ప, ఇంకటేశం, రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ భూపాల్ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ నాయకులు మల్గొండ పవన్ పాటిల్, మచ్చేందర్, ప్రశాంత్ సాగర్, ప్రమోద్ గౌడ్ రవి పాటిల్, స్థానిక బూత్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని సదాశివపేటలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ బీసీలను తక్కువ చూపు చూస్తున్నారని, బీసీ ప్రజలు తలుచుకుంటే ఏదైనా చేయగలుగుతామన్నారు. ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమరో పట్టణ అధ్యక్షుడు అంతయ్య, మండలాధ్యక్షుడు రాములు యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, పట్టణ ఉపాధ్యక్షుడు పరిగి శ్రీను, జాయింట్ సెక్రెటరీ అశోక్, బీసీ సంఘం సదాశివపేట మండల అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బంద్ తో ప్రభుత్వం దృష్టి సారించాలి...

**గుమ్మడిదల మేజర్ న్యూస్**



గుమ్మడిదల మండల కేంద్రంలో బీసీ సంఘాల పిలుపుమేరకు గుమ్మడిదల మండల వ్యాప్తంగా స్వచ్ఛందంగా బందు ప్రకటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే తనే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనం అని ఆయన అన్నారు. బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బంధు విజయవంతం అని ఆయన అన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో, వట్టిపల్లి మండల కేంద్రంలో ,బంద్ కార్యక్రమము.

**వట్టుపల్లి సూర్యా మేజర్ న్యూస్.**

వట్టిపల్లి, మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు బంద్ కార్యక్రమము నిర్వహించినారు. వివిధ నాయకులు మాట్లాడుతూ !కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారము 42 ./. రిజర్వేషన్లు అమలు చేయాలని, అటు తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బంధు విజయవంతం...

**బీసీ సమాజం ఐక్యంగా తమ హక్కుల కోసం గలం విప్పిన రోజు...**
**బీసీ ఆత్మగౌరవం కాపాడే దిశగా ఈ బందు చారిత్రాత్మకం...**
**బీసీ రిజర్వేషన్ల సాధనలో ప్రజా మద్దతు వెల్లువ...**
**కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్... బిజెపి అని మండిపడ్డారు నీలం మధు ముదిరాజ్...**







**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని ఇస్మాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని రాస్తారోకో నిర్వహించారు. బీసీ బంద్ నినాదాలతో కూడిన ప్లకాట్లు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున బిసి శ్రేణులు పాల్గొని స్వచ్ఛందంగా వ్యాపారస్తులు పాల్గొని బందు విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్,బిజెపి పార్టీల పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బంధు నిర్వహిస్తున్నాం. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బందులో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా బందు నిర్వహించాం అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటే ఓర్వలేని కొన్ని పార్టీలు ఆ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుకొని బీసీ పోరాటం ఉధృతం చేసి మా న్యాయమైన హక్కులను సాధించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి అధ్యక్షులు నరసింహారెడ్డి ,కుమార్ గౌడ్, గడ్డం శ్రీశైలం, ఆదిత్య రెడ్డి, రవీందర్, ముత్తంగి అశోక్, పాండు, శ్రీనివాస్, వెంకటేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన దీక్ష



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

బిసి రిజర్వేషన్లు కల్పించాలనేది రాహుల్ గాంధీ ముఖ్యోద్దేశ్యం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన బిసి కులాలు అభివృద్ధి లోకి రావాలంటే బీసీ రిజర్వేషన్లు ఒక్కటే మార్గం అని రాహుల్ గాంధీ ఉద్దేశ్యం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ లకు కట్టుబడి ఉన్నారు

చిత్త శుద్ధి తో అసెంబ్లీ లో బిల్లు పెట్టి బీసీ రిజర్వేషన్ల పై ఆర్డినెన్సు తీసుకువచ్చారుసోనియాగాంధీ ఏవిధంగా అయితే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధి తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారో అదే విధంగా పార్లమెంట్ లో బిసి రిజర్వేషన్ లు పెంచుతూ బిల్లు పెట్టి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బిసి ల పట్ల తన చిత్తుశుద్ధి నీ చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జూలకంటి ఆంజనేయులు, తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, ప్రభు గౌడ్ కిరణ్ గౌడ్ , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షుడుగా పోలీస్ సతీష్ పాటిల్

**పుల్కల్ మేజర్ న్యూస్**




వీరశైవ లింగాయత సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహ గారి ఆధ్వర్యంలో జరిగిన అందోల్ నియోజకవర్గం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన పుల్కల్ మండల అధ్యక్షులు పోలీస్ సతీష్ పాటిల్ ను నియమించడం జరిగింది అతనికి నియమించినందుకు పుల్కల్ మండల వీరశైవ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు శుభాకాంక్షలు తెలిపారు .

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాల్ కల్ బంద్

**న్యాల్ కల్, సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రం లోని బస్టాండ్ ముందు బీసీ సంక్షేమ సంఘం న్యాల్ కల్ మండల అధ్యక్షులు భోజగొండ శివరాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్య సంస్థలు దుకాణాలు ఇతర వ్యాపారాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 42 % శాతం బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం కారణంగానే బీసీల “బంద్” కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బంద్ లో భాగంగా శాంతియుతంగా చేపట్టమని తెలిపారు ఈ రాష్ట్ర ప్రభుత్వనికి చిత్త శుద్ధి ఉంటే మీరు ఇచ్చిన బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ 42% ఇస్తాను అన్న మాయమాటలు చెప్పి ప్రభుత్వన్ని ఏర్పాటు చేసుకొని ఈ రోజు బీసీలకు ముంచే ప్రయత్నం చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మల్గి సర్పంచ్ బీసీ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మిర్జాపూర్ మాజీ సర్పంచ్ బీరప్ప చల్కి అశోక్ బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ బీజేపీ మండలం అధ్యక్షులు మల్లేష్ బీజేవైఎం మండలం అధ్యక్షులు విష్ణు పాటిల్ మండలం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీష్ కులకర్ణి మైనారిటీ సభ్యులు అసిఫ్ నర్సప్ప లావేష్ పాటిల్ రాజు యాదవ్ పాండు తదితరులు ఉన్నారు



# బీసీ సంఘాల ఆధ్వర్యంలో పుల్కల్ మండల కేంద్రంలో బీసీ బంద్ కార్యక్రమం



**పుల్కల్ మేజర్ న్యూస్**

బీసీలకు 42/% రిజర్వేషన్స్ కొరకు శనివారం పుల్కల్ లో బంద్ పాటించి ధర్నా చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర బంద్ పిలుపుమేరకు పుల్కల్ ప్రధాన చౌరస్తా లో బైఠాయించి ధర్నా చేయడం జరిగింది42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించేదాకా బీసీలు పోరాడవలసిన అవసరం ఉన్నదని మనమెంతో మనకంత నినాదంతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేయవలసిన అవసరం ప్రతి ఒక్క బీసీ పై ఉన్నదని వారన్నారు తెలంగాణ ఉద్యమ సాధన స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ కై పోరాడవలసిన అవసరం ఉన్నదని కార్యక్రమలో పాల్గొన్న నాయకులు అన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో బిజెపి కేంద్రంలో మద్దతు తెలుపకపోతే రాబోయే రోజులలో బీసీలందరూ మూకుమ్మడిగా ఉద్యమం చేసి బిజెపిని కనుమరుగు చేసే రోజు వస్తుందని బీసీ సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్, బి సి యువజనాల సంఘం మండల అధ్యక్షుడు ఆత్మకూర్ రవీందర్ , బీసీ సంఘం నాయకులు ఇందూరి మోహన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు హరీష్, మహిపాల్, పుల్కల్ కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ మన్నే విట్టల్, సత్తయ్య , నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాజారాం, మంగలి రాజు, ఆంజనేయులు, చంద్రశేఖర్ , ప్రవీణ్ కుమార్ , రవీందర్ ,తదితరులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ విజయవంతంగా జరిగింది. వ్యాపార సంస్థలు, రవాణా సేవలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీ సంఘాల పిలుపుకు మద్దతు ప్రకటించి బంద్‌లో చురుకుగా పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసిన విషయం తెలిసిందే. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆ రిజర్వేషన్లపై స్టే విధించడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అక్కడ కూడా తీర్పు వ్యతిరేకంగానే వచ్చింది.దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ, “బీసీలకు న్యాయమైన వాటా . 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు మా పోరాటం ఆగదు. బంద్ విజయవంతం చేసిన వ్యాపారవేత్తలకు, ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు” తెలిపారు

# ఈవీఎం గోదాంను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట:ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



కలెక్టరేట్ పక్కనగల ఎలక్షన్ ఈవీఎం గోదాంను శనివారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం వద్ద రక్షణ చర్యలను పరిశీలించి లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ మద్దతు

**కొండాపూర్, మేజర్ న్యూస్**



బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్ మండల కేంద్రంలోని మల్కాపూర్ ఎక్స్ రోడ్ వద్ద శనివారం బంద్‌కు మద్దతుగా బందులో పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినప్పటికీ, హైకోర్టులో కొందరు దానిపై పిటిషన్లు దాఖలు చేయడంతో కోర్టు స్టే విధించింది. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న నిబంధనల కారణంగా ఎన్నికలు నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో బిజెపి 8 మంది ఎంపీలు ఉన్నా ఇప్పటివరకు రాష్ట్ర అభివృద్ధి కోసం వారు ఏం చేయలేదని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు, బీసీ సంఘాలు కలిసి రావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ ఆంజనేయులు, కుమార్, అనిల్, సునీల్, కిషన్ నాయక్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అక్బర్ పేట్ భూంపల్లి మండలం లో సంపూర్ణంగ బంద్..

**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

తెలంగాణలో కొనసాగుతున్న బీసీ సంఘాల బంద్అక్బర్ పేట్ భూంపల్లి మండలకేంద్రం లో వివిధ పార్టీ ల నాయకులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బీసీ బిడ్డ పోతనక రాజయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఇప్పుడే 42శాతం సాధాంచాలి. మేమేంతో మాకు అంత అని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వలు స్పందించి బీసీ రిజర్వేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. రాష్ట్ర బీసీ జేఏసీ ఏపిలుపు ఇచ్చిన సిద్దిపేట జిల్లా లో ఉదృతం చేస్తామని మరో బీసీ నేత చింతల కృష్ణ దిడ్డి సాయికిరణ్ పేంటీ కిషన్ నేత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ బంద్ నిర్వహించారు. 9వ షెడ్యూల్?లో చేర్చి చట్టసవరణ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల బంద్?కు అన్ని రాజకీయ పార్టీల మద్దతుబంద్?కు మద్దతు తెలిపిన వ్యాపార, వాణిజ్య సంస్థలుబీసీ సంఘాల బంద్?కు మద్దతుగా పలుచోట్ల నిరసనలుఅత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా డిపోల ముందు బైఠాయింపుఎక్కడికక్కడ డిపోలకే పరిమితమైన బస్సులుసా.5 గంటల వరకు బంద్ కొనసాగుతుందన్న బీసీ సంఘాలుఈ కార్యక్రమం లో బీసీ ఎస్సి ఎస్టీ సంఘాల ప్రతి నిధులు కాలేరు శ్రీనివాస్ శేర్ల కైలాస్ పాతురి వెంకటస్వామి పాపని సురేష్ గౌడ్ ధర్మారం భూచ్చయ్య జీడిపల్లి రవి బోరేం యాదగిరి బొడ్డు శివ గుజ్జెటి విజయ్ పెర్కా మధు బత్తుల రాజు రవీందర్ రెడ్డి మడ్డి బాల్ నర్సాగౌడ్ రమేశంపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహ భరితంగా ముగిసిన 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర క్రీడలు

**ప్రతిభావంతుల పసిపిల్లల క్రీడా ప్రదర్శనలకు ముగింపు ఘట్టం...**

**శ్రద్ధ శ్రమ విజయాలతో మిగిసిన 69వ రాష్ట్ర స్థాయి క్రీడలు...**

**రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చేరు...**

**ప్రతి ఏటా జిల్లా రాష్ట్ర జాతీయ క్రీడలకు ఆతిథ్యం అందిస్తాం...**

**శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి...**





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర బాలికల కబడ్డీ మరియు అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగం రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ముగింపు ఘట్టం. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో ..మహబూబ్నగర్ జిల్లా కు ప్రథమ స్థానం..ఖమ్మం జిల్లాకు రెండవ స్థానం.. నల్గొండ జిల్లాకు మూడవ స్థానం.. వరంగల్ జిల్లాకు నాలుగో స్థానం..అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం ఖమ్మం జిల్లా..ద్వితీయ స్థానం వరంగల్ జిల్లా..తృతీయ స్థానం రంగారెడ్డి జిల్లా..నాలుగవ స్థానం మహబూబ్నగర్ జిల్లా..సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్చెరువు పట్టణ పరిధిలోని మైత్రి మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి క్రీడలు కన్నుల పండుగ నిర్వహించాము. 33 జిల్లాల నుండి క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. మూడు రోజులపాటు నిర్వహించిన క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని శనివారం రోజు ఫైనల్స్ జరగడంతో బహు మతులు గెలుపొందారు. నియోజకవర్గంలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం మైత్రి మైదానం మారుమోగిపోయింది వేలాదిమంది అభిమానుల మధ్య జరిగిన అండర్ 14 బాలుర కబడ్డీ ఫైనల్ మ్యాచ్లో నల్గొండ జిల్లా జట్టుపై మెదక్ జట్టు ఘనవిజయం సాధించింది. అండర్ 14 బాలికల కబడ్డీ ఫైనల్ మ్యాచ్లో మహబూబ్నగర్ జిల్లా జట్టుపైన ఖమ్మం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. అండర్ 17 బాలుర వాలీబాల్ ఫైనల్ మ్యాచ్లో వరంగల్ జిల్లా జట్టు పైన ఖమ్మం జిల్లా జట్టు ఘనవిజయం సాధించిందని ఆయన తెలిపారు..విద్యార్థులు చక్కటి చదువుతోపాటు క్రీడలతోపాటు నైపుణ్యం కలిగి జాతీయస్థాయికి ఎంపిక కావాలనేదే ఆయన లక్ష్యం అని అన్నారు. ప్రతిభావంతులైన పసిపిల్లల క్రీడాకారుల ప్రదర్శనకు ముగింపు ఘట్టం పలికామని అన్నారు. విభిన్న క్రీడా విభాగంలో జిల్లాల వారీగా క్రీడాకారులు మెరుగైన ప్రతిభను చూపించారు అని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక సామర్థ్యం ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆయన తెలిపారు.



# సారూ.. వైర్లు తొలగించండి...

**ఏడాదిగా .. సమస్య ఉన్నా .. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు..**



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండల కేంద్రమైన న్యాల్కల్ బీసీ కాలనీ వాసులకు ప్రాణ సంకటంగా మారింది. నిర్వహణ లోపంతో విద్యుత్ తీగలు ఇళ్లపై ఉన్నప్పటికీ.. వాటిని తొలగించడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గాలి దూమారం వచ్చినప్పుడు తీగలు ఒకదానికి ఒకటి తాకి ప్రమాదానికి అవకాశం ఉంది. విద్యుత్ తీగలను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించు కోవడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీత గారికి మద్దతుగా విస్తృత ప్రచారం

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.**



**గజ్వేల్ మేజర్ న్యూస్......**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారలో ఎర్రగడ్డ డివిజన్ శివాజీ నగర్, ప్రేమ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అధినేత కేసీఆర్ బలపర్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత కుమద్దతుగా గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్ కిట్, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాలను మార్చేసాయి. సంక్షేమం, అభివృద్ధి ప్రగతి చక్రాలుగా పరుగులు తీస్తే నేడు అబద్ధాలు, ఆరు గ్యారెంటీలు పెరు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తున్నా ఎటువంటి హామీని సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని, అన్నారు. 4 వేల పెన్షన్ ఇవ్వలేకపోయింది,6 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్న మాటను మరచిపోయిందని,గృహలక్ష్మి పథకం ప్రజలకు దూరమైందని,బతుకమ్మ చీరలు,గర్భిణులకు ఇచ్చే కిట్స్ నిలిపివేత రైతులకు 500 రూపాయల బోనస్ అన్ని వట్టి గాలి మాటలే అని ప్రజల ముందు తేలిపోయిందని అన్నారు. ప్రజలు ఆచితూచి తప్పు చేయకుండా ఈసారి కాంగ్రెస్ అవినీతికి, అధికారంలో లేకున్నా ప్రశ్నించి అభివృద్ధి చేసే నిజాయితీ గల కుటుంబానికి జరుగుతున్న ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పొందిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మాగంటి సునీత కు ఘన విజయంతో గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు రమేష్ గౌడ్, బిమప్ప, నిజామోద్దీన్, చందు గౌడ్, స్థానిక నాయకులు శ్రీనివాస్, దార సింగ్, ఆనంద్, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# హెూమియోపతి మందులతో ఎంతో మేలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



హెూమియోపతి మందులతో ఎంతో మేలు జరుగుతుందని ఆయుష్ విభాగం క్యాంప్ ఇంచార్జి అనిల్ కుమార్ అన్నారు.శనివారం ధర్మ కిరణ్ హెూమియో ఆసుపత్రి రామాంతపూర్, ప్రభుత్వ హెూమియోపతి, ఆయుష్ విభాగం ఆసుపత్రి ఆద్వర్యంలో మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులైన అలర్జీ, ఆస్తమా, సైనసైటిస్, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులైన గజ్జి, తామర, పులిపిర్లు, సోరియాసిస్, జీర్ణకోశ వ్యాధులైన అల్సర్,అజీర్తి,కడుపులో మంట, పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా, జీవన శైలిలో మార్పుల వలన వచ్చే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, నాయకులు మోకిళ్ల మోహన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిసిలపై కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

## బీసీ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ నాయకులు .....



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

కేంద్రానికి బీసీలపై చిత్తశుద్ధి లేదు అని బిసి కులాలు ఎదగాలని మోడీ కి బీజేపీకి లేదు అని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసమే హిందుత్వం పేరిట బీసీలను వాడుకుంటుంది అని చెప్పారు .బీసీలపైన బీజేపీకి ప్రేమ లేదు అని అన్నారు. బీసీలు అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ ను ప్రవేశపెట్టారు అని అన్నారు. కానీ బీసీ బిల్లును బీజేపీ అడ్డుకుంటుంది అని అన్నారు. దీనిపై ప్రజలు బీసీ కులభాందవులు బీజేపీని నిలదీయాలి అని అన్నారు. కేంద్ర బీజేపీ మోడీ బిల్లు అమలు చేయకపోతే ఆయనను గద్దె దించాలి అని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసి బిసి బిల్లును అమలు చేసుకుందాం అని అన్నారు. బిసి రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి ,గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, గ్యాదరి మధు, ఖలీముద్దీన్, మార్గ సతీష్ గౌడ్, గోపికృష్ణ దాస్, అంజయ్య, గయాజుద్దీన్,రాషద్ లతీఫ్ సాయి, ప్రతాప్, సలీం తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్ .



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

దొంగతనం కేసులో ఇద్దరి నిందితులను చేర్యాల పోలీసులు అరెస్ట్ చేసారు .చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు నిందితుల వివరాలు , కెంచు శివశంకర్ , సాల్లూరి సిద్ది రాములు. నిందితుల వద్ద నుండి రికవరీ చేసిన వస్తువులు మూడున్నర తులాల బంగారు నెక్లెస్ , 25 తులాల వెండి పట్టీలు ,కెటిఎమ్ బైక్ ,రెండు సెల్ ఫోన్లు.చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో తరిగొప్పుల నరసింహులు . ఇంటికి తాళం వేసి వెళ్లగా తేదీ: 04-10-2025 నాడు రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి తన ఇంటిలో దొంగతనం చేసి బంగారు వస్తువులు, వెండి వస్తువులు దొంగలించుకుని పోయినారని ఫిర్యాదు చేసాడు . కేసు నమోదు చేసిన చేర్యాల ఎస్ఐ నవీన్, కేసు పరిశోధనలో భాగంగా తేదీ: 17-10-2025 సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చేర్యాల ఎస్ఐ నవీన్, సిబ్బందితో కలిసి ఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో వాహనాలు తనిఖీ చేయుచుండగా పై నిందితులు ఇద్దరు బైకుపై వచ్చి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా దొంగతనము చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి పై వస్తువులు రికవరీ చేసి పై ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగింది. కేసు విచారణ కొనసాగుతుంది అని తెలిపారు . దొంగ సొత్తు కొన్న తదుపరి నిందితున్ని త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందని చేర్యాల సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, మరియు సిబ్బంది టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బిల్లు పై కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుంది

**చిత్తశుద్ధితో...లిహైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాటంలిఈ**
**తెలంగాణ ప్రజలు...సంపూర్ణ మద్దతు ఇవ్వడం శుభ పరిణామం**
**పార్లమెంటులో...రాజ్యాంగ సవరణతో బిల్లు ఆమోదింప చేయాలి**
**బిల్లుకు మద్దతు అంటూనే కేంద్రంలో అడ్డుకుంటున్న బిజెపి**
**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



**గజ్వేల్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే సుప్రీంకోర్టు, హైకోర్టులలో పోరాటం చేసినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ స్పష్టం చేశారు. బిసి బందులో భాగంగా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొనగా, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ బంద్ విజయవంతంతో తెలంగాణ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించగా, ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి సర్కార్ కళ్ళు తెరవాలని సూచించారు. తమిళనాడులో మద్దతు ఇచ్చిన బిజెపి మరి తెలంగాణ రాష్ట్రంలో మాత్రం వ్యతిరేకించడం సిగ్గుచేటు కాగా, ఇక్కడ మాత్రం మద్దతు అంటూ బిజెపి చిలుక పలుకులు పలుకుతోందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు ఇవ్వగా, ఇప్పటికైనా ఇక్కడి కేంద్ర మంత్రులు స్పందించి చిత్తశుద్ధితో కృషి చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఎన్నికల నోటిఫికేషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలతో రాజకీయాలు చేయకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని, ఇందుకోసం వెంటనే బిజెపి నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. లేని పక్షంలో తెలంగాణ ప్రజల ఆగ్రహానికి ఆ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు. బిల్లుపై కోర్టులో వ్యతిరేక తీర్పులు వచ్చినందున ఇక పార్లమెంటు వేదికగా యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మసాజ్ కమిటీ అధ్యక్షులు మతిన్ మాజీ కౌన్సిలర్స్ సమీర్ నక్క రేగొండ మండల కాంగ్రెస్ కమిటీ పార్టీలు బాధ్యులు సుఖేందర్ రెడ్డి నాయకులు గడిపల్లి శీను గుండు లక్ష్మణ్ జహీర్ శివులు డబ్బు గణేష్ బాలు నాగరాజ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్లపై మద్దూర్,దూల్మిట్ట లో బంద్ ప్రశాంతం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని తలపెట్టిన బీసీ బంద్ మద్దూర్,దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో శనివారం బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. మండల కేంద్రాలలో వ్యాపార, వాణిజ్య వేత్తలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ వివిధ బీసీ సంఘాలు పాల్గొని పాఠశాలలు కళాశాలలు బంద్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 65 శాతం ఉన్న బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల బంధు పిలుపుమేరకు అన్ని పార్టీలు కుల సంఘాలు మద్దతు తెలిపి బంద్ లో పాల్గొనడం జరిగిందన్నారు. బీసీల వాటా బీసీలకు అమలు చేసేంతవరకు పోరాటాలని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వ్యాపార వాణిజ్య విద్యారం తోపాటు అన్ని రంగాల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు కార్యకర్తలు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు త్వరితగతిన స్పందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్......అబ్దుల్ హమీద్...




**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం – 2005 ( సమాచార హక్కు చట్టం 2005) గూర్చి జిల్లాలోని అన్ని శాఖల పి ఐ ఓ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...సమాచార హక్కు చట్టం అనేది పౌరులకు ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక చట్టం అని చెప్పారు.ఈ చట్టం ద్వారా పౌరులు ప్రభుత్వ సంస్థలకు జవాబుదారీగా ఉండేలా చేయడం, అవినీతిని అరికట్టడం , ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం దీని ముఖ్య లక్ష్యాలు అని పేర్కొన్నారు. జిల్లాలో ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఏ సెక్షన్ ద్వారా అర్జీదారులకు జవాబు ఇవ్వాలో ప్రతి అధికారి తెలుసుకోవాలనీ సూచించారు. శాఖల వారీగా ఆర్ టి ఐ అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా త్వరితగతిన అర్జీదారులకు అడిగిన సమాచారాన్ని పారదర్శకంగా నిర్దేశిత సమయంలో అందించాలని తెలిపారు. ఆర్.టి.ఐ చట్టం కు సంబంధించి పిఐఓ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆర్ టి ఐ చట్టం , 2005 సమర్థవంతంగా అమలు దిశగ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్, ఎంసిహెచ్ ఆర్ డి రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ పి డి ఎస్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లయ్ అధికారులు..



## రైస్ మిల్లు ఓనర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి పరిధిలోని మోతే శివారులో గల లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లు లో సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీ చేయగా అనుమానస్పదంగా ఉన్న పి డి ఎస్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లయ్ అధికారులు ఆ పి డి ఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి వాటిని అధిక ధరలకు వేరొక రైస్ మిల్లు కు అమ్మడానికి ప్రయత్నిస్తుండగా 841 బ్యాగులు 372.40 కిలోలు బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు సివిల్ సప్లయ్ అధికారి సాయి రవి తెలిపారు. వాటిని మంజునాథ్ రైస్ మిల్లు లో సేఫ్ గా ఉంచినట్లు తెలిపారు. రైస్ మిల్లు నిర్వహిస్తున్న మోతే గ్రామానికి చెందిన కాపర్తి సంతోష్ పై పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి చట్ట రిత్యా తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమ అగ్రవాల్



**సిద్దిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్....**

కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరణ రిజిస్టర్లను పరిశీలించారు .అనంతరం రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు , మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.



# అనాధగా మారిన బాలిక

**సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్:**



తల్లి చనిపోతే కొడుకు తల కొరివి పెడతారు, కానీ మనవరాలు కొడు కై నాయనమ్మకు తలకొరివి పెట్టిన హృదయ విధారకరమైన ఘటన శనివారం రూరల్ మండల పరిధిలోని రావురకుల గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన బ్యాగరి మల్లవ్వ అనారోగ్యం తో మరణించడంతో అన్ని తానై మనమరాలు రమ్య (14) తలకొరివి పెట్టింది. మల్లవ్వ భర్త వెంకయ్య గతంలో చనిపోయారు. నాలుగేళ్ల కిందట కొడుకు, కోడలు అనారోగ్యం తో చనిపోయారు .రమ్య సంరక్షణ నాయనమ్మ బ్యాగరి మల్లవ్వ చూసుకునేది. కొద్ది రోజుల నుండి మల్లవ్వ ఆరోగ్యం సహకరించకపోవడంతో శనివారం మృతి చెందింది. నాలుగు సంవత్సరాలలో కుటుంబంలో అందరూ చనిపోవడంతో రమ్య ఒంటరై అనాధగా మారి అతి చిన్న వయసులోనే నాయనమ్మకు కొడుకుల తలకొరివి పెట్టిన ఘటన చూసి గ్రామస్తులు అందరూ కంటతడి పెట్టారు. గ్రామస్తుల ఆర్థిక సహకారంతో మల్లవ్వ అంత్యక్రియలు నిర్వహించారు. రమ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు, గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ సీజ్

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అర్జున్ పట్ల గ్రామంలోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం పట్టుకొని మద్దూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అర్జున్ పట్ల గ్రామానికి చెందిన ఆకుల దినేష్ అను వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామంలోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అధిక ధరలకు అమ్ముకుంటున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. దీంతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# కోళ్ల షెడ్డుకు కరెంట్ బిల్లు కట్టలేదని ఇంటి కనెక్షన్ కట్

**సిద్ధిపేట రూరల్,మేజర్ న్యూస్:**



తమ వ్యవసాయ పొలంలో వేసుకున్న కోళ్ల ఫాం షెడ్డు కు సంబంధించిన ఆరువేల రూపాయల కరెంట్ బిల్లును చెల్లించకపోవడంతో తమ ఇంటి కరెంటు ను విద్యుత్ అధికారులు తొలగించారని మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజులుగా తన కుటుంబంలో నెలకొన్న ఆర్థిక సమస్యలతో కోళ్ల షెడ్డు కు సంబంధించిన కరెంట్ బిల్లును తాను కట్టలేకపోయానని, కొద్ది రోజులు సమయం ఇస్తే కడతానని చెప్పినప్పటికీ విద్యుత్ అధికారులు తన మాటను పట్టించుకోకుండా, శనివారం ఏఈ ఆధ్వర్యంలో షెడ్డు కరెంట్ బిల్లుకు బదులుగా తన ఇంటి కరెంటును కట్ చేశారని వాపోయాడు. ఈ విషయమై విద్యుత్ అధికారులను వివరణ కోరగా ఆరు నెలలుగా కోళ్ల షెడ్డు కరెంట్ బిల్లు బాకాయి ఉన్నందున ఇంటి కరెంటును కట్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. బిల్లు కడితేనే మళ్లి కరెంట్ ను పునరుద్దరిస్తామని తెలిపారు.

# బీసీ బంద్ విజయవంతం....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా బంద్ ను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఇంద్ల కనకయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ అఖిలపక్ష పోరాటం ఆగదని అన్నారు.బంద్ సమయములో ఇబ్బందులు తలెత్తకుండా సిఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డమైన రవీందర్ తాం మహేందర్ తాం శ్రీకాంత్ రెడ్డి రాగం వెంకటేష్ రెడ్డమైన రవి నరసింహా చారి వీరేశం ఉపేందర్ సంపత్ లక్ష్మణ్ మధు కొంతం కరుణాకర్ తాడూరి రమేష్ స్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బీసీ బంద్ విజయవంతం



**చేర్యాల :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుతో చేర్యాల బంద్ విజయవంతం అయింది. ఈ బందుకు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, బీసీ సంఘాలు, దళిత సంఘాలు సైతం మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీఓతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంమేనని, ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎనమిది మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీసీలకు రావాల్సిన హక్కులన్నిటిని కేంద్రం ప్రభుత్వం కాలరాస్తుందని ధ్వజమెత్తారు. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటీపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాలని తెలిపారు. బీసీ బిల్లు ఆమోదించేంతవరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం, బీసీ సంఘాల నాయకులు బొమ్మగోని అంజయ్య గౌడ్, మంజె మల్లేశం, అందె అశోక్, ఆనంతుల మల్లేశం, బూరుగు సురేష్ గౌడ్, అడెపు చంద్రయ్య, దాసరి శ్రీకాంత్,అందె బీరయ్య, అందె నాని బాబు, చెట్కూరి కమలాకర్,మేక మల్లేశం,బోయినీ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, , శివగారి అంజయ్య, జక్కుల తిరుపతి, వడ్లకొండ సంజీవులు, శెవల్ల రాజయ్య,అంబటి అంజయ్య, అడెపు నరేందర్, కోల సాయిలు గౌడ్, నంగి కనకయ్య, ఎండి జహూర్దీన్, చింతల మల్లేశం, సనవాల ప్రసాద్, కాశెట్టి పాండు, సుందరగిరి భాస్కర్, సుందరగిరి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, పోలోజు రమేష్, అంబాల బుచ్చిరాములు, అవుషేర్ల కిషోర్, నంగి మైసయ్య, అరిగే కనకయ్య, గర్నపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరులో బీసీ బంద్ విజయవంతం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిజెపి టిఆర్ఎస్ బీసీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ నంగునూరులో విజయవంతమైంది.బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగం గౌడ్, కాంగ్రెస్ నాయకుల యాదగిరి, ఎమ్మార్పీఎస్, ఆటో యూనియన్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్షం నిర్వహించిన బందు లో వాణిజ్య ,వ్యాపార సంఘాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఉదయం నుంచి ఆయా పార్టీల నాయకులు బస్ స్టాండ్ వద్ద కు చేరుకొని బందు పాటించాలని కోరారు . ప్రభుత్వ పాఠశాల, కళాశాల జరిగింది. ప్రైవేటు విద్యా సంస్థలు, దుకాణాలు, వైన్స్, బ్యాంకు, పెట్రోల్ బంక్, ఇతర వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించి, బీసీ బంద్ కు మద్దతు తెలిపారు. హనుమకొండ సిద్దిపేట రహదారిలోని బద్దిపడగ రహదారిపై గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో రాజగోపాల్ పేట పోలీసులు అక్కడికి చేరుకొని రోడ్డుపై బైఠాయించిన వారితో మాట్లాడి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సీఐ ఎం శ్రీను, రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు

## బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టం చేయాలి.

చెర్యాల మేజర్ న్యూస్ ......
చేర్యాల మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్రం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సి .పి.యం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా శనివారం సిపిఎం పార్టీ చేర్యాల పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండు వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ బీసీ లకు 42%రిజర్వేషన్లు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు . కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని అన్నారు. బీజేపీ పార్టీ నాయకులు,ఎంఎల్ఏలు,ఎంపీలు,కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు,రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా,బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నట్టున్నదని అన్నారు.దీని ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని,లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు, ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఈ నిరసన కార్యక్రమం లో సి .పి.యం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, పోలోజు శ్రీహరి,మండల కమిటీ సభ్యులు సుర్వ తిరుపతి, పందుగ యాదగిరి, పట్టణ నాయకులు ఇప్పకాయల శోభ,బావాండ్ల పల్లి రమ, నురుబి, దొనికెల కనక లక్ష్మీ,రాళ్లబండి భాస్కర్, ఎర్రబోస్ అశోక్, బొంగోని భాస్కర్, తుమ్మలపల్లి అనిల్, మెర్గోజ్ సత్యనారాయణ,మెర్గోజు రామచంద్రం, ఇప్పకయాల రాములు, దందేబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



## బీసీ ఐక్య కార్యాచరణ సమితి దుబ్బాక బంద్ విజయవంతం...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



బీసీ ఐక్య కార్యాచరణ సమితి పిలుపుమేరకు శనివారం రోజున తలపెట్టిన రాష్ట్ర బందులో భాగంగా దుబ్బాక పట్టణంలో బంద్ విజయవంతంగా జరిగింది.కులాల కతీతంగా పార్టీల కతీతంగా బీసీ వర్గాలు రోడ్ల మీదకు వచ్చి పాల్గొనడం జరిగింది అన్ని వర్గాలు ఈ బందుకు మద్దతునిచ్చి విజయవంతం చేశాయి. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ బీసీలకు 42 శాతం న్యాయమైన వాటా దక్కే వరకు పోరాటం సాగుతూనే ఉంటుందని బిసి వర్గాలు తెలియజేశారు. కోర్టులు చట్టాలు చట్టసభలు కారణాలుగా చూపి బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను దక్కకుండా చేస్తే బీసీ వర్గాలు చూస్తూ ఊరుకోమని వారికి తగిన గుణపాఠం చెబుతాయిని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా 42% రిజర్వేషన్లతోటి మాత్రమే ఎన్నికలు జరపాలనే ఏకైక డిమాండ్ తోటి బీసీ వర్గాలు ఉన్నాయి కాబట్టి వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీసీల వాటా బీసీలకే దక్కాలని డిమాండ్ చేశారు.



## చేర్యాల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక.

**చేర్యాల్ మేజర్ న్యూస్ ......**



చేర్యాల డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోన్నారు. నూతన అధ్యక్షులుగా మంతెన చంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కదురూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బేజాడి అంజిరెడ్డి ఉపాధ్యక్షులుగా ఉప్పల అశోక్ రాజు, కోశాధికారిగా మలిపెద్ది బాలలింగం, సహాయ కార్యదర్శిగా గదరాజు రాజు, తాడూరి లింగం, సలహాదారులుగా పిల్లి ఆనంద్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా హక్కుల పరిరక్షణకు,మీడియా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేయడంతో పాటు చేర్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**



మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి రోడ్డు పక్కనుండి హెచ్ కె ఆర్ నిర్మించిన డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలు రెండు రోజుల్లో తొలగించాలని దుకాణదారులకు శనివారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వప్న రెడ్డి నోటీసులు అందజేశారు. తొలగించని ఎడల పంచాయతీరాజ్ చట్టం 113 సెక్షన్(1) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సెక్రెటరీ స్వప్న రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

# బిసి రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం

## అడ్డుకున్న పోలీసులు.....

## పోలీసులకు సిపిఎం నాయకుల మధ్య వాగ్వాదం.....

## రసభాసగా మారిన కార్యక్రమం.....




**మద్దూరు/మేజర్ న్యూస్.....**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం సిపిఎం పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేసేందుకు యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు సిపిఎం నాయకులకు కొంత వాగ్వాదం జరిగింది. శనివారం బీసీ రిజర్వేషన్లపై బీసీ నాయకులు పిలుపునివ్వడంతో పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్ల బందుకు మద్దతు ప్రకటించాయి .ఈ క్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి, ఆలేటి యాదగిరి, ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తయారుచేసి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించారు.మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, తమ పోలీస్ సిబ్బందితో కలిసి అడ్డుకోగా సిపిఎం నాయకులు ఆలేటి యాదగిరి ఎస్సై షేక్ మహబూబ్ మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని సిపిఎం నాయకులు పట్టుబట్టడంతో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా అడ్డుకుంటామని ఎస్సై సైతం సిపిఎం నాయకులతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం సిపిఎం నాయకులు సత్తిరెడ్డి ఆలేటి యాదగిరి మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ పంపిస్తే అది ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ, బీసీల హక్కులను కాలరాస్తు బిసిల హక్కులకు అడ్డుగా ఉంటున్నాడని వారు ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేదాకా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ మండల నాయకులు ఆల్ద రమేష్, పిట్టల నరేష్, పిడిశెట్టి సాయిలు, ఇట్టమైన మల్లేశం, శివశంకర్, చిలుక బాబు, బోయిని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్ కౌన్సిలింగ్....

చేర్యాల/మేజర్ న్యూస్....



చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన అడ్మిషన్ సీట్లకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జరిమా అగర్వాల్, జోనల్ అధికారి ప్రత్యూష పాల్గొని సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి అడ్మిషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 800 పేజీలకు విద్యార్థులు అడ్మిషన్ దరఖాస్తు చేసుకొని అడ్మిషన్ పొందినట్లు తెలిపారు. దీంతో అడ్మిషన్ పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి పోలోజి నరసింహ చారి, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండలంలో సంపూర్ణ బంద్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బిసి 42 శాతం సాధన కోసం బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, నాయకులు మరియు బీసీ సంఘాల నేతలు ఆధ్వర్యంలో శనివారం రోజున సంపూర్ణ బంద్ చేశారు. ఉదయం నుండే నాయకులు గ్రామాలలో తిరుగుతూ దుకాణాలు పెట్రోల్ బంకులు పాఠశాలలు బంద్ చేయించారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకాణాలను మూసివేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా 765 డి జాతీయ రహదారి రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం మీడియాతో కౌడిపల్లి మండల నాయకులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించే వరకు కలిసికట్టుగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీలు నాయకులు సారా రామా గౌడ్, దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాటూరి శాఖయ్య, గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, కౌడ శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, మండల అధ్యక్షులు రాకేష్, కృష్ణ, అల్మాయి పేట, ఎల్లం, సందీప్ కుమార్, గుంజరి ప్రవీణ్ కుమార్, బుజరంపేట మల్లేశం, కురుమ లక్ష్మణ్, మక్బూల్, బురిగారి రఘు, అనిల్ ,సామి నాయి, వెంకటయ్య, సంతోష్ గౌడ్, అశోక్, కృష్ణ, ప్రదీప్ గౌడ్, కిషోర్ గౌడ్, వీరేష్ గౌడ్, పామ్ శేఖర్, పాండు, కుత్బుద్దిన్, గొల్ల రమేష్ ,రాజు, వివిధ పార్టీల నాయకులు బిసి సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్,బిజెపి డ్రామాలు

## బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

బీసీల రిజర్వేషన్ విషయంలో జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి పార్టీలు డ్రామాలాడుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం లతో కలిసి మేక సంతోష్ కుమార్ మాట్లాడుతూ బీసీ జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం డిసి రిజర్వేషన్ చెల్లదని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలకు బీసీలు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి పార్టీలు బిసి రిజర్వేషన్ కోసం పార్లమెంటులో చట్టం చేయాలని దానితోపాటు శాసనసభలో, పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థలే కాకుండా అన్ని రంగాల్లో బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ పై జరుగుతున్న పోరాటాలకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ సాధించేవరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు సుందరగిరి స్రవంతి పరుశరాములు, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింహులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జిలాని, పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, నాయకులు కాసర్ల కనకరాజు, డియర్ రమేష్, దామెర మల్లేశం, నీలం చంద్రమౌళి, పుప్పాల బాలస్వామి, మంద సుమన్, చెట్కూరి తిరుపతి, కోడూరి సిద్ధికి జిలాని, మహమ్మద్ షకీల్, ఫయాజ్, ఉత్కూరి మల్లేశం, పవన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు కట్టుబడి ఉండాలి:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



కొల్చారం మండలం లో సక్సెస్ బిసి బంద్ భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మాయమాటలు చెబుతూ బిసి 42 రిజర్వేషన్ కల్పిస్తామంటూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ అని చెప్పి బీసీల ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక బిసి డిక్లరేషన్ మీ చేతుల్లో పెట్టుకొని బీసీలను మోసం చేస్తున్నావు అధికారంలోకి వచ్చేముందు ఎన్నో హామీలు ఇచ్చావు కానీ ఒక్క హామీ కూడా అమలు కానీ పరిస్థితిలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉందని కొల్చారం మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ ప్రశ్నించారు ఇప్పుడు ప్రకటించిన జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎలక్షన్లకు సంబంధించి 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఓట్లు దండుకుందామని చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆర్థిక ఉద్యోగ అన్ని అవకాశాల్లో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి ఇప్పుడు వచ్చే ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని బీసీలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడం కాదు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి బీసీలకు న్యాయం చేయాలని తెలియజేసిన కొల్చారం మండలం బిఆర్ ఎస్ అధ్యక్షులు వివిధ గ్రామాల పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ కొల్చారం మండల యువత అధ్యక్షుడు సంతోష్ రావు సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ ఏడుపాయల మాజీ డైరెక్టర్ నంగునురిగౌరీ శంకర్ మాజీ సర్పంచులు రాజా గౌడ్ గోదావరి చిట్యాల యాదయ్య డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ అడిగే రమేష్ కుమార్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సంతోష్ కాశీనాథ్ శ్రీధర్ గౌడ్ సొసైటీ చైర్మన్లు మనోహర్ చిన్నారపు ప్రభాకర్ చెన్నయ్య అరికెల నాగయ్య చిన్న రాములు ప్రవీణ్ భద్ర ఎల్లేశం పాండ్ర వెంకటేశం శ్రీను ఆశన్న గారి ఆంజనేయులు బండి శ్రీను భాస్కర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు కార్యాలయాన్ని పరిశీలించిన జడ్జి

**తూప్రాన్:జీ మేజర్ న్యూస్**



తూప్రాన్ పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయాన్ని మండల పరిషత్ కార్యాలయాన్ని కొట్టు ఏర్పాటు కోసం జిల్లా జడ్జి నీలిమ పరిశీలించారు. అన్ని సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ నరేందర్ గౌడ్, జయచంద్రా రెడ్డి సీఐ రంగాకృష్ణ , ఎస్సై శివానందం, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ సంబంధించి ఎమ్మార్వో శ్రీనివాస్ చారికి వినతి పత్రం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్ ....**

కొల్చారం మండలంలో శనివారం నిర్వహించిన బిసి బంద్ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో వ్యాపార సముదాయాల షాపుల్ని బిసి బందుకు పిలుపునిచ్చి స్కూల్ కాలేజ్ విద్యార్థులకు సెలవుని ప్రకటించారు కొల్చారం మండల హైవే 765 ఢీ పై బైఠాయించి రోడ్డు రోకో నిర్వహించి బిసి రిజర్వేషన్ వెంటనే కల్పించి బీసీలకు న్యాయం చూపించాలని ఉద్యోగ ఉపాధి అన్నిట్లోనూ బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించాలని నినాదాలు చేశారు అనంతరం ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయంలో నినాదాలు చేస్తూ కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్ చారి కి బిసి రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు సంతోష్ రావు పార్టీ నాయకులు సంతోష్ కాశీనాథ్ గోదావరి శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ చిట్యాల యాదయ్య నంగునూరి గౌరీ శంకర్ పాండ్ర వెంకటేశం శ్రీను ఎల్లేశం ప్రవీణ్ భద్ర సిద్ధిరాములు సురేష్ గౌడ్ వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బీసీ బంద్ విజయవంతం..

**రామాయంపేట మేజర్ న్యూస్**




బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో ఉమ్మడి బీసీ సంఘాల నాయకులు చేపట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా శనివారం కొనసాగుతుంది. రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రయాణికులు లేక వెలవెలబోతుంది. ఈ మేరకు బీసీ బంద్ కు కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వడంతో సజావుగా కొనసాగింది. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు సరాఫ్ యాదగిరి బీసీ సంఘం నాయకులుమెట్టు గంగారాం రమేష్ రెడ్డీ పల్లె జితేందర్ గౌడ్ బాజా చంద్రం బీసీ సంక్షేమ మండల అధ్యక్షులు మౌవురం రామచంద్రం,వివిధ పార్టీల నాయకులు రంజిత్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, చిమ్మమైన శ్రీనివాస్, ఆకుల మహేష్,మావురం రాజు, గరుగుల శ్రీనివాస్, బాలా గౌడ్, సిద్ధరాంరెడ్డి, మహేష్ గౌడ్, కొమ్మట సుధాకర్, చంద్రయ్య, ఫాజిల్ ,అబ్దుల్ అజీజ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, శేఖర్,బన్నీ,శివకుమార్, స్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం చేపట్టామని విద్యుత్ ఏఈ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిజిఎం ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాలలో కరెంట్ వినియోగదారుల సమస్యలకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందని మంగళవారం, గురువారం, శనివారాలు కొనసాగుతాయన్నారు. దీనికి గ్రామాలలోని ప్రజల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సంజీవ్,లైన్మెన్ రమేష్,రాజేష్,గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఆరేపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన మష్కరి లక్ష్మయ్య(57) వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలున్నారు. ఇటీవల కొంతకాలంగా మద్యానికి బానిసగా మారడంతో ఇంట్లో తరచూ చిన్న పాటి గొడవలు జరుగుతున్నాయి. లక్ష్మయ్య ఈనెల 16న మద్యం సేవించి ఇంటికి రాగా మద్యం తాగొద్దని కుటుంబీకులు అనడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గుర్తు తెలియని పురుగు మందు సేవించి ఇంటికి వచ్చాడు. లక్ష్మయ్య నోటి నుంచి నురగలు వస్తుండగా కుటుంబీకులు గమనించి చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రిజర్వేషన్ కోసం స్వచ్ఛంద బంద్



**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ జరిగింది. రహదారులు నిర్మానుషంగా మారగా, ఆర్టీసీ బస్సులు, వాహనాలు రహదారులపై కనిపించలేదు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, సబ్బండ వర్గాలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివానందం, యాదగిరి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్యవసర సేవలు మినహా అన్ని వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బాల్‌రాజు గౌడ్, ముత్యాలుగౌడ్, చిన్నింగ్ మల్లికార్జున్ గౌడ్, వెంకటోల్ల శివకృష్ణ గౌడ్, చంద కృష్ణ ముదిరాజు, గయిటి బాలయ్య, షరీఫ్, నాచారం శ్రీనివాస్ గౌడ్, మన్నె శ్రీనివాస్ రావు, బాయికాడి అంజి, సరాఫ్ సతీష్ చారి, కోరబోయిన ప్రవీణ్, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల అమలుకై అఖిలపక్షం బంద్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో అఖిలపక్షం నాయకులు పలు వ్యాపార సంస్థలను మూసి వేయించారు.. అధికార పార్టీ నాయకుల తో పాటు టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మూకుమ్మడిగా ర్యాలీ నిర్వహిస్తూ గ్రామ ప్రధాన రహదారి నుండి బయలుదేరి విధుల గుండా నినాదాలు చేస్తూ దుకాణాలను మూసి వేయించారు. కాగా ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల కు సంబంధించిన బీసీ నాయకులు మాత్రమే బందులోపాల్గొనడం కొసమెరుపు. అనంతరం తహిసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు..